సాక్షి తూర్పుగోదావరి

గురువారం । 10 । సెప్టెంబర్ । 2026

ఆ క్షణం ఆగితే పరీక్ష పాస్!
సమస్యలను తట్టుకోలేక కొందరు ఆత్మహత్యలను ఆశ్రయిస్తున్నారు. నేడు ఆత్మహత్యల నివారణ దినం సందర్భంగా ప్రత్యేక కథనం..

8 లో

డిపాజిట్లు గల్లంతేనా?
ఉండ్రాజవరం మండలం సూర్యారావు పాలెం సొసైటీలోని తమ డిపాజిట్లపై భరోసా ఇవ్వాలంటూ, చెల్లింపుల ప్రక్రియను సభ్యులు అడ్డుకున్నారు.

మిగులు జలాల విడుదల

ధవళేశ్వరం: కాటన్ బ్యారేజీ నుంచి బుధవారం 30,038 క్యూసెక్కుల గోదావరి మిగులు జలాలను సముద్రం లోకి విడిచిపెట్టారు. తూర్పు డెల్టాకు 5 వేలు, మధ్య డెల్టాకు 2,600, పశ్చిమ డెల్టాకు 7 వేల క్యూసెక్కుల చొప్పున విడుదల చేశారు. బ్యారేజీ వద్ద నీటిమట్టం 10.90 అడుగులుంది.

న్యూస్‌రీల్

మాజీ ఎమ్మెల్యే బాబాజీరావుకు అస్వస్థత

రాజమహేంద్రవరం ఆసుపత్రిలో చికిత్స

ఆస్పత్రిలో బాబాజీరావుతో మాట్లాడి వివరాలు తెలుసుకుంటున్న మాజీ హోం మంత్రి తానేటి వనిత

దేవరపల్లి: మాజీ హోం మంత్రి తానేటి వనిత తండ్రి, మాజీ ఎమ్మెల్యే జొన్నకూటి బాబాజీ రావు అస్వస్థతకు గురయ్యారు. దేవరపల్లి మండలం యర్నగూడెంలోని ఆయన స్వగృహంలో సోమవారం రాత్రి అస్వస్థతకు గురికాగా, హుటాహుటిన చికిత్స కోసం రాజమహేంద్ర వరంలోని ఓ ప్రవేటు ఆసుపత్రికి తరలించారు. వైఎస్సార్ సీపీ రాజమహేంద్రవరం పార్లమెంట్ ఇన్‌చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్ బాబాజీరావుకు చికిత్స అందజేస్తున్నారు. బుధవారం ఆసుపత్రిలో తానేటి వనిత, పార్టీ నాయకులు ముచ్చికర్ల రవి, కుసులూరి వెంకట సతీష్ తదితరులు ఆయనను కలిసి వివరాలు తెలుసుకున్నారు.

కోనసీమ రైల్వే ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయాలి

అమలాపురం టౌన్: పాతికేళ్లుగా అసంపూర్తిగా, నత్తనడకన సాగుతున్న కోనసీమ రైల్వే ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోనసీమ రైల్వే సాధన సమితి (కేఆర్ఎస్ఎస్) ప్రతినిధులు ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. అంబాజీపేట మండల పర్యటనకు బుధవారం వచ్చిన సీఎంకు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. రైల్వే లైన్‌కు అవసరమైన భూ సేకరణలో ఎదురవుతున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం చక్కదిద్దాలని కోరారు. భూ సేకరణకు సంబంధించి అన్ని కేసులపై స్టేలను కోర్టులు తొలగించినందున ఈ రైల్వే ప్రాజెక్టుకు సమస్యలు దాదాపు తొలగినట్లేనని అభిప్రాయం వ్యక్తం చేశారు.

మేయర్ వార్

- కూటమిలో ఆధిపత్య పోరు
- రాజమహేంద్రవరంలో ఇప్పటికే టీడీపీ, జనసేన సిగపట్లు
- తాజాగా రంగంలోకి బీజేపీ
- కాకినాడ తమకే దక్కాలంటున్న టీడీపీ

సాక్షి ప్రతినిధి, కాకినాడ: స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం చెబుతున్న తరుణంలో.. కాకినాడ, రాజమహేంద్రవరం నగర మేయర్ పీఠాల కోసం మొదలైన పోటీ.. అధికార కూటమిలో విభేదాల కుంపటి రాజేస్తోంది. మేయర్ సీటు తమదంటే తమదంటూ టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు చేస్తున్న ప్రకటనలు కూటమిలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. దీనికోసం మూడు వర్గాలుగా విడిపోయిన నేతలు ఎవరికి వారే పావులు కదుపుతున్నారు. ఆయా పార్టీల అధిష్టానం అండదండలు తమకే ఉన్నాయంటూ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామం హాట్ టాపిక్‌గా మారింది

టీ‘డీ’పీలో ఆ నలుగురు

రాజమహేంద్రవరం మేయర్ పీఠం టీడీపీ శ్రేణుల్లోనే విభేదాల అగ్గి రాజేస్తోంది. ఈ పదవిని టీడీపీ సీనియర్ నేత గన్ని కృష్ణ ఆశిస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చినప్పటి నుంచీ ఈ పదవికి ఆయన పేరే ప్రముఖంగా వినిపించింది. ఒకానొక దశలో సీఎం చంద్రబాబు సైతం ఆయనకు హామీ ఇచ్చారంటూ ప్రచారం నడిచింది. ఇటీవల నగర పాలక సంస్థ ఎన్నికలపై గన్ని కృష్ణ సీఎంను కలవడం మరింత ఆసక్తి రేకెత్తించింది. ఇదిలా ఉండగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు అనుచరుడు, టీడీపీ నగర అధ్యక్షుడు మజ్జి రాంబాబు సైతం మేయర్ రేసులో ఉన్నట్లు ప్రకటించడం కొత్త వివాదానికి దారి తీస్తోంది. ఆయనకు ఎమ్మెల్యే వాసు మద్దతు ఉందని, ఆయనే వెనకుండి వ్యవహారం నడిపిస్తున్నారని అంటున్నారు. దీనికి తోడు టీడీపీకే చెందిన మరో ఇద్దరు నేతలు యర్రా వేణుగోపాల రాయుడు, వాసిరెడ్డి రాంబాబు పేర్లు సైతం తెర పైకి వచ్చాయి.

జనసేనలో మూడు ముక్కలాట

ఇదిలా ఉండగా మేయర్ పీఠంపై జనసేన సైతం కన్ను వేసింది. గత సార్వత్రిక ఎన్నికల్లో సీట్ల సర్దుబాట్లలో భాగంగా రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే స్థానాన్ని జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి అత్తి సత్యనారాయణ వదుకోవాల్సి వచ్చింది. అందుకు ప్రతిఫలంగా మేయర్ పీఠం ఆయనకేననే ప్రచారం విస్తృతంగా నడిచింది. ఎమ్మెల్యే వాసు సైతం ఆయనకే సపోర్ట్ చేశారు. అప్పటి నుంచీ అదే ప్రచారం నడుస్తోంది. అయితే, గతంలో జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో అత్తి సత్యనారాయణను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. వెంటనే రాజకీయం మారిపోయింది. ఆదిరెడ్డి వాసు జనసేన సిటీ ఇన్‌చార్జి వై.శ్రీనును ప్రోత్సహించారు. ప్రస్తుతం శ్రీను సైతం మేయర్ సీటు ఆశిస్తున్నారు. దీంతో, అత్తి, శ్రీను వర్గాల మధ్య విభేదాల అగ్గి రాజుకుంటోంది. సీటు దక్కించుకునేందుకు ఎవరికి వారు పావులు కదుపుతున్నారు. ఇప్పటికే స్వపక్షంలో ఇద్దరి మధ్య విభేదాలు నెలకొంటే.. తాజాగా దివంగత నేత ముద్రగడ కుమార్తె బాసర్లపూడి క్రాంతి పేరు సైతం వినిపిస్తుండటాన్ని జనసేన నేతలు జీర్ణించుకోలేక పోతున్నారు. ఈ మూడు ముక్కలాటతో ఆ పార్టీలో గందరగోళం నెలకొంది. పార్టీ కోసం కష్టపడిన వారికి కాకుండా వలస నేతలకు అవకాశం కల్పిస్తారా అని తొలి నుంచీ ఉన్న వారు మండిపడుతున్నారు. మరోవైపు టీడీపీ సైతం మేయర్ పదవి కోసం పావులు కదపడాన్ని వారు సహించలేకపోతున్నారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే సీటును త్యాగం చేసి, టీడీపీ విజయానికి శ్రమిస్తే.. తమనే తొక్కేయాలని చూడటం వారికి మింగుడు పడటం లేదు. ఈ విషయంలో అధినేత పవన్ కల్యాణ్ వద్ద పంచాయితీ పెట్టేందుకు వారు సన్నద్ధమవుతున్నట్లు సమాచారం.

కమలం కన్ను

మరోవైపు రాజమహేంద్రవరం మేయర్ పీఠాన్ని చేజిక్కించుకునేందుకు కూటమిలో భాగస్వామి అయిన బీజేపీ సైతం సై అంటోంది. ఇప్పటికే ఆ పార్టీ రాష్ట్ర నాయకత్వం రాజమహేంద్రవరం, విశాఖపట్నం మేయర్ స్థానాలను తమకు కేటాయించాలంటూ డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. తాజాగా, స్థానిక బీజేపీ నాయకత్వం సైతం రాజమహేంద్రవరం మేయర్ సీటు అంశాన్ని ఎంపీ పురందేశ్వరి, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. స్థానిక నేతల ప్రతిపాదనకు మాధవ్‌తో పాటు ఎన్నికల కమిటీ సైతం సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఎమ్మెల్యే, రాజమహేంద్రవరం నగరాభివృద్ధి సంస్థ చైర్మన్ వంటి కీలక పదవులు టీడీపీకే దక్కాయని, మేయర్ సీటు తమకే కేటాయించాలంటూ సీఎం చంద్రబాబు వద్ద పంచాయితీ పెట్టేందుకు బీజేపీ నేతలు సిద్ధమవుతున్నట్లు చెబుతున్నారు. మేయర్ అభ్యర్థిగా కవికొండల శ్రీనివాస్‌ను రంగంలోకి దింపేందుకు వ్యూహం రచిస్తున్నట్లు సమాచారం. కొవ్వూరు మున్సిపల్ చైర్మన్ స్థానాన్ని సైతం కమలం పార్టీ ఆశిస్తోంది. అక్కడ ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్రను బరిలోకి దించాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

రాజమహేంద్రవరం రసవత్తరం

ఏడేళ్ల అనంతరం ఎన్నికల సంకేతాలు వెలువడటంతో రాజమహేంద్రవరం నగర పాలక సంస్థలో కూటమి పార్టీల మధ్య విభేదాలు భగ్గుమంటున్నాయి. బీజేపీ, టీడీపీ, జనసేన శ్రేణులు ఎవరికి వారే మేయర్ పీఠం తమదేనంటూ చెబుతూండటంతో రాజకీయం వేడెక్కుతోంది. మరికొందరైతే మేయర్ బరిలో తాము న్నామంటూ బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. గోదావరి పుష్కరాలు సమీపిస్తున్న నేపథ్యంలో మేయర్ పీఠం హాట్ సీట్‌గా మారింది. పుష్కర నిధుల్లో భారీగా వాటా దక్కించుకోవచ్చన్న ఆశతోనే కూటమి పార్టీల్లో పలువురు రాజమహేంద్రవరం మేయర్ సీటుపై కన్ను వేశారనే విమర్శలు వస్తున్నాయి.

కాకినాడలో కయ్యాల కాపురం

కాకినాడ మేయర్ పీఠంపై సైతం టీడీపీ, జనసేన, బీజేపీ నేతల మధ్య కయ్యాల కాపురం నడుస్తోంది. మేయర్ సీటును జనసేన ఆశిస్తోంది. కాకినాడ పీఠం తమదేనని టీడీపీ ప్రకటిస్తూండటంపై జనసేన, బీజేపీ నేతలు మండిపడుతున్నారు. ఇప్పటికే ప్రధాన పదవులైన కాకినాడ నగరాభివృద్ధి సంస్థ, డీసీసీబీ, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ చైర్మన్ పదవులను జనసేనకు కట్టబెట్టారని, మేయర్ సీటు ఆ పార్టీకి కేటాయించే ప్రసక్తే లేదని టీడీపీ నేతలు కుండ బద్దలుగొడుతున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే జనసేన, బీజేపీకి స్పష్టం చేసినట్లు ప్రచారం జరుగుతోంది. అయితే, రాజమహేంద్రవరం మేయర్ సీటును బీజేపీ ఆశిస్తున్న తరుణంలో.. కాకినాడ అయినా తమకు ఇవ్వాలంటూ జనసేన పట్టుబడుతున్నట్లు తెలిసింది. ఇదే సమయంలో కాకినాడపై తమ ఆధిపత్యమే ఉండాలంటూ టీడీపీ కూడా పట్టుబడుతోంది. ఈ పరిణామం టీడీపీ, జనసేన నేతల మధ్య వైరం పెంచుతోంది.

బీసీల పాలిట తెగులు టీడీపీ

- వారిని ఎదగకుండా చేశారు
- మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు వేణు



విలేకర్లతో మాట్లాడుతున్న చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ, చిత్రంలో చందన నాగేశ్వర్ తదితరులు

రాజమహేంద్రవరం రూరల్: తెలుగుదేశం పార్టీ బీసీలను ఎదగకుండా చేసిందని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ విమర్శించారు. బుధవారం స్థానిక బొమ్మూరులోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనాడు పత్రికలో ఇచ్చిన ప్రకటనలో తెలుగు బీసీలు అన్నారు కానీ నిజానికి బీసీల పాలిట తెగులుగా టీడీపీ తయారైందని ఆయన ఎద్దేవా చేశారు. ఆనాడు ఎన్టీఆర్‌ను వెన్నుపోటు పొడిచి పార్టీని లాక్కున్నారని, బీసీలను కూడా వెన్నుపోటు పొడుస్తూనే ఉన్నారని వేణు విమర్శించారు. ఈ తెగులు వల్ల 1997లో ఐటి రంగంలో భూమ్ వచ్చినా బీసీలు ఆ రంగంలోకి రాలేక పోయారని ఆయన ధ్వజమెత్తారు. బీసీలను కులవృత్తులుగా పనిముట్లుగా ఉపయోగించుకోవాలన్న ఆలోచనతో వారిని విద్యకు దూరం చేశారని ఆరోపించారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పెడితే బీసీ విద్యార్థులు చదువుకుని ఐటి రంగంలో ఎదిగారని ఆయన అన్నారు. అలాగే జగన్‌మోహన్‌రెడ్డి 34 శాతం రిజర్వేషన్‌ను మించి 40 శాతం వరకు వారికి పదవులు కల్పించేలా చర్యలు చేపట్టి స్థానిక ఎన్నికలకు వెళ్లారని వేణు పేర్కొన్నారు. కొన్నిచోట్ల 45 శాతం కూడా వారికి ప్రయోజనం కలిగిందని, అయితే దానిని 24 శాతానికి జగన్ తగ్గించేసినట్లు నాడు టీడీపీ దుష్ప్రచారం చేసిందని మండిపడ్డారు. మరి ఇప్పుడెలా 34 శాతం రిజర్వేషన్ ఇస్తామని 105 జీవో ఇచ్చారని వేణు ప్రశ్నించారు. న్యాయస్థానాల తీర్పు అధిగమించి హామీ ఇచ్చేసి, ప్రజలను మోసగిస్తారా అని ఆయన అన్నారు. చిత్తశుద్ధి ఉంటి 52 శాతం ఉన్న బీసీలకు 34 శాతం కాకుండా కనీసం 40 శాతం రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేసారు. బీసీలను కులవృత్తులకు పరిమితం చేయడానికి రూ.వెయ్యి కోట్లు మొదటి బడ్జెట్‌లో పెట్టి, కనీసం రూ.వెయ్యి ఖర్చు చేయలేదని ఆయన అన్నారు. రెండో బడ్జెట్లోనూ అలాగే పెట్టి రూ.2 వేలు కూడా ఇవ్వలేదన్నారు. మూడో బడ్జెట్‌లోనూ అలాగే పెట్టి సగం కాలమైనా ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. 50 ఏళ్లు ఉన్న బీసీలకు పెన్షన్లు ఏమయ్యాయని వేణు ప్రశ్నించారు. ప్రలోభాలు ఎర వేసి తమ పార్టీలోని బీసీ నాయకులను టీడీపీలో చేర్చుకుంటున్నారని ఆయన విమర్శించారు. వీటన్నింటినీ ఎండగట్టడానికి టీడీపీ వెన్నుపోటు గురించి రీజనల్ మీటింగ్స్ పెట్టాలని వైఎస్సార్ సీపీ నిర్ణయించినట్లు వేణు స్పష్టంచేశారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి చందన నాగేశ్వరరావు, బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు కొండపల్లి దుర్గారావు పాల్గొన్నారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం

సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ నరసింహ కిశోర్, ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్

కంబాలచెరువు(రాజమహేంద్రవరం): జిల్లాలో జరిగిన నేరాలపై ఎస్పీ డి.నరసింహాకిశోర్ అర్ధ వార్షిక నేర సమీక్ష బుధవారం నిర్వహించారు. పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో జరిగిన సమావేశంలో జిల్లాలో నమోదైన గ్రేవ్, నాన్ గ్రేవ్, ఆస్తి సంబంధిత నేరాలు, ఇతర కేసుల నమోదులపై పోలీస్ స్టేషన్ వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ అధికారులను ద్దేశించి మాట్లాడుతూ మహిళల భద్రతకు ప్రాధాన్యమిచ్చి వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. పోలీసు స్టేషన్లకు వచ్చే ప్రజలతో మర్యాదగా వ్యవహరించి వారి సమస్యలు పరిష్కరించాలన్నారు. మాదకద్రవ్యాల నిరోధం, రహదారి నిబంధనలు, డ్రంక్ అండ్ డ్రైవ్, శాంతి భద్రతల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. రానున్న వినాయక చవితి, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రణాళికా బద్ధంగా వ్యవహరించాలని ఆదేశించారు. విధి నిర్వహణలో ప్రతిభ చూపిన అధికారులను అభినందించారు. సమావేశంలో అదనపు ఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, డీఎస్పీలు ఇన్‌స్పెక్టర్లు, ఎస్సైలు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

ముగిసిన బాస్కెట్‌బాల్ శిక్షణ

శిక్షణ పొందిన బాలికలతో ప్రముఖులు

రామచంద్రపురం రూరల్: జాతీయ స్థాయి సబ్ జూనియర్ బాస్కెట్‌బాల్ పోటీల్లో పాల్గొనే ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు ఉచిత శిక్షణ తరగతులు బుధవారం ముగిశాయి. బాస్కెట్‌బాల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్నమని చక్రవర్తి ఈ విషయం తెలిపారు. బాలుర జట్టుకు ఈ నెల 11 వరకూ శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. శిక్షణ ముగింపు సందర్భంగా చక్రవర్తి మాట్లాడుతూ, బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా, బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా ఈ శిక్షణ నిర్వహిస్తున్నాయని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీఆర్ రాజు, ఎంపిక కమిటీ కార్యదర్శి అప్పలరాజు, శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు ట్రస్ట్ బోర్డు చైర్మన్ సలాది నాయుడు మాస్టారు, చెలికాని రామారావు, కోట సతీష్ కుమార్, కట్టా నాగేశ్వరరావు, కంచుమర్తి బాబూరావు, గొల్లపల్లి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఖాళీ పోస్టులు భర్తీ చేయాలి

పెరవలిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి

పెరవలి: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఖాళీ ఉపాధ్యాయ పోస్టులను సర్దుబాటు చేసినా ఇంకా మిగిలిపోయిన పోస్టులను భర్తీ చేయాలని ఉభయ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ బొర్రా గోపీమూర్తి తెలిపారు. పెరవలి మండలంలోని 7 ఉన్నత పాఠశాలలకు వెళ్లి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు ఆన్‌లైన్ యాప్ తొలగించాలని, ప్లస్ టూ ఉపాధ్యాయులకు జాబ్ చార్ట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి : పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003.
Ph : 0891 - 2739126, Mobile : 96669 09050, E-mail: sbi.10077@sbi.co.in

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. నాగేశ్వరరావు, మొబైల్ నెం.97045 57261

Appendix – IV – A
[See Proviso to rule 8(6)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

1 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత(లు): శ్రీమతి సలాది రాణి, భర్త : శ్రీ సలాది శ్రీనివాస్, ఇ.నెం.72-33-20, ఫ్లాట్ నెం.404, శ్రీ లత రెసిడెన్సీ, నారాయణపురం, ఎఫ్‌సిఐ గోడౌన్ వెనుక, లాలా చెరువు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533106. వేరొక చిరునామా: కేరాఫ్: మెస్సర్స్ కృప బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, పార్టనర్, కృప డెవలపర్స్, ఇ.నెం.1-602, గీతా నగర్, లాలాచెరువు, ధర్మపురి రోడ్డు, హెచ్‌బి కాలనీ, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533106. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.104, క్రింది అంతస్తు, శ్రీనివాస రెసిడెన్సీ, ఆర్.ఎస్.నెం.371/6, ఫ్లాట్ నెం.3 & 19, కొంతమూరు, కొలమూరు గ్రామం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533106. శ్రీ సలాది శ్రీనివాస్, తండ్రి : లేటు సలాది సత్యనారాయణ, ఇ.నెం.72-33-20, ఫ్లాట్ నెం.404, శ్రీ లత రెసిడెన్సీ, నారాయణపురం, ఎఫ్‌సిఐ గోడౌన్ వెనుక, లాలా చెరువు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533106. వేరొక చిరునామా: కేరాఫ్: మెస్సర్స్ కృప బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్, పార్టనర్, కృప డెవలపర్స్, ఇ.నెం.1-602, గీతా నగర్, లాలాచెరువు, ధర్మపురి రోడ్డు, హెచ్‌బి కాలనీ, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533106. వేరొక చిరునామా: ఫ్లాట్ నెం.104, క్రింది అంతస్తు, శ్రీనివాస రెసిడెన్సీ, ఆర్.ఎస్.నెం.371/6, ఫ్లాట్ నెం.3 & 19, కొంతమూరు, కొలమూరు గ్రామం, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా-533106. వారు (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.13-12-2024) తేది.12-12-2024 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.26,01,447/- (అక్షరాల ఇరవై ఆరు లక్షల ఒక వేయి నాలుగు వందల నలభై ఏడు రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.26.08.2026 నాటికి రూ.34,08,401/- (అక్షరాల ముప్పై నాలుగు లక్షల ఎనిమిది వేల నాలుగు వందల ఒక్క రూపాయలు మాత్రమే) + తేది.27.08.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి “ఎక్కడ ఎలా ఉన్నది అలానే” ఏది ఎలా వుంటే అలానే” “అక్కడ ఏది ఉన్నదో అది” మరియు “ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా” పద్ధతిపై” తేది.28-09-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / డైరెక్టర్స్ / తనఖాదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.
బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 28-09-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
రాజమండ్రి ఎస్ఆర్ఓ వద్ద రిజిస్టరు కాబడిన రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.12524/2018, తేది.15.12.2018 ప్రకారం శ్రీమతి సలాది రాణి, భర్త: శ్రీ సలాది శ్రీనివాస్ గారి పేరున గల ఆస్తి: షెడ్యూలు-ఎ: తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం రూరల్, కొలమూరు గ్రామ పంచాయితీ, కొంతమూరు గ్రామం, కొలమూరు హమ్లెట్, ఆర్.ఎస్.నెం.371/6 లోని ఎ.5.56 సెంట్లు విస్తీర్ణం గల భూమి మరియు ఇతరులకు చెందిన ఇతర సర్వే నెంబర్లలోని భూమి కుసుమ నగర్ లే అవుట్ పేరుతో ఇంటి ప్లాట్లుగా విభజించబడినది దీనిలో ప్లాట్స్ (1) ప్లాట్ నెం.19 స్థల విస్తీర్ణం 500 చ॥గు॥లు, దీనిలో పడమర వైపు 250 చ॥గు॥లు, (2) ఫ్లాట్ నెం.3 స్థల విస్తీర్ణం 500 చ॥గు॥లు, రెండు ఐటమ్‌లు కలిపి ఒకే ఐటమ్‌గా 750 చ॥గు॥ల విస్తీర్ణంతో కలదు. హద్దులు (డాక్యుమెంట్ ప్రకారం): తూర్పు : ప్లాట్ నెం.19 లోని మిగిలిన 250 చ॥గు॥ల స్థలం - 60.00 అ॥లు, దక్షిణం : ప్లాట్ నెం.20 లోని స్థలం కొంతమేర మరియు ప్లాట్ నెం.4 కొంతమేర - 112.06 అ॥లు, పడమర : లే అవుట్ రోడ్డు - 60.00 అ॥లు, ఉత్తరం : ప్లాట్ నెం.18 లోని స్థలం కొంతమేర మరియు ప్లాట్ నెం.2 కొంతమేర- 112.06 అ॥లు., పైన తెలిపిన స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు 1/20వ వంతు ఉమ్మడి వాటా అనగా, 37.5 చ॥గు॥లు లేదా 31.35 చ॥మీ॥లు అన్నీ ఉపయోగమైన మరియు ఈజిమెంట్ హక్కులతో కలదు. షెడ్యూలు-బి: పైన తెలిపిన మొత్తం ఎ షెడ్యూలు స్థలంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గుంటూరు యొక్క టౌన్ & కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్ ద్వారా ఆమోదం పొందిన తేది.08.05.2016 నాటి L.R.D.DS No. 3515/2016/R1 & B.P. No. 164/2016/R ప్రకారం నిర్మించిన స్టిల్ట్ + జి +4 పై అంతస్తులతో గల “శ్రీనివాస రెసిడెన్సీ” అను పేరు గల నివాస అపార్ట్‌మెంట్ క్రింది అంతస్తు నందు 1100 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (మెట్లు, బాల్కనీలు, కామన్ ఏరియాలు మరియు కార్ పార్కింగ్‌తో సహా)తో గల రెండు బెడ్ రూమ్‌ల ఫ్లాట్ నెం.104. క్రింది అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.104 హద్దులు: తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఫ్లాట్ నెం.లు 103 మరియు 104కు మధ్య గల ఉమ్మడి గోడ, పడమర : లిఫ్ట్ మరియు వరండా, ఉత్తరం : ఓపెన్ టు స్కై	21,85,000/-	2,18,500/-	10,000/-	11-09-2026 నుండి 27-09-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

2 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత(లు): శ్రీమతి పుచ్చల సంధ్యారాణి, భర్త : శ్రీ పి. శివ సోమరాజు, డోర్ నెం. 1-158, బి1-153, దేవంగుల వీధి, కాతేరు గ్రామం, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533105. వేరొక చిరునామా: శ్రీమతి పుచ్చల సంధ్య రాణి, భర్త : శ్రీ పుచ్చల శివ సోమరాజు, ఆంధ్రశిల్ప నిలయం, డి.నెం.లు 1-153/2 మరియు 1-153/3, పిడింగొయ్యి, దేవంగుల వీధి, కాతేరు గ్రామం, రాజమండ్రి రూరల్ & మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533105. శ్రీ పుచ్చల శివ సోమరాజు, ఆంధ్రశిల్ప నిలయం, డి.నెం.1-152/3, దేవంగుల వీధి, కాతేరు, రాజమండ్రి, తూర్పుగోదావరి జిల్లా - 533105. వేరొక చిరునామా: శ్రీ పుచ్చల శివ సోమరాజు, ఆంధ్రశిల్ప నిలయం, డి.నెం.లు 1-153/2 మరియు 1-153/3, పిడింగొయ్యి, దేవంగుల వీధి, కాతేరు గ్రామం, రాజమండ్రి రూరల్ & మండలం, తూర్పుగోదావరి జిల్లా - 533105. వారు (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.21-09-2021) తేది.15-09-2021 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.42,14,436/- (అక్షరాల నలభై రెండు లక్షల పద్నాలుగు వేల నాలుగు వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే)+ భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.26.08.2026 నాటికి రూ.70,29,433/- (అక్షరాల డెబ్బై లక్షల ఇరవై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై మూడు రూపాయలు మాత్రమే) + తేది.27.08.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి “ఎక్కడ ఎలా ఉన్నది అలానే” ఏది ఎలా వుంటే అలానే” “అక్కడ ఏది ఉన్నదో అది” మరియు “ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా” పద్ధతిపై” తేది.28-09-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / డైరెక్టర్స్ / తనఖాదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.
బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 28-09-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
శ్రీమతి పుచ్చల సంధ్యారాణి, భర్త : శివ సోమరాజు గారికి చెందిన ఆస్తి: ఐటమ్ నెం.1: డాక్యుమెంట్ నెం.6826/2018, తేది.22.11.2018, పిడింగొయ్యి ఎస్ఆర్ఓ ప్రకారం శ్రీమతి పుచ్చల సంధ్యారాణి, భర్త : శ్రీ శివ సోమరాజు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్యి ఎస్ఆర్ఓ, రాజమండ్రి రూరల్ & మండలం, కాతేరు గ్రామం, పిడింగొయ్యి వద్ద జిరాయితీ డ్రై ఆర్.ఎస్.నెం.238/1 లోని 105 చ॥గు॥ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 6826/2018, తేది.22.11.2018 ప్రకారం శ్రీమతి పుచ్చల సంధ్యారాణి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : రాజా వీధి - 35', దక్షిణం : ఇతరుల ఖాళీ స్థలం - 27', పడమర : నడక మార్గం - 35', ఉత్తరం : బుర్రా ప్రకాశం గారి మిగిలిన స్థలం - 27'. ఐటమ్ నెం.2: తూర్పుగోదావరి జిల్లా, పిడింగొయ్యి ఎస్ఆర్ఓ, రాజమండ్రి రూరల్ & మండలం, కాతేరు గ్రామం, పిడింగొయ్యి వద్ద జిరాయితీ డ్రై ఆర్.ఎస్.నెం.238/1 లోని 82 చ॥గు॥ల విస్తీర్ణం గల భూమి యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 6826/2018, తేది.22.11.2018 ప్రకారం శ్రీమతి పుచ్చల సంధ్యారాణి గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : నడక మార్గం - 30', దక్షిణం : ఇతరుల ఖాళీ స్థలం - 24'.06", పడమర : సోము నాగేశ్వరరావు గారి ఖాళీ స్థలం - 30', ఉత్తరం : జొన్నాడ సూర్యారావు గారి ఉమ్మడి గోడ - 24'.06". ఐటమ్ నెం.1 & 2ల మొత్తం విస్తీర్ణం 187 చ॥గు॥లు (105 sq.yds + 82 sq.yds): తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి రూరల్ & మండలం, కాతేరు గ్రామం, పిడింగొయ్యి ఎస్ఆర్ఓ వద్ద జిరాయితీ డ్రై ఆర్.ఎస్.నెం.238/1 లోని 187 చ॥గు॥ల మొత్తం విస్తీర్ణం అందు డి.నెం.లు 1-153/2, 1-153/3లతో ఆర్‌సీసీ క్రింది, మొదటి & రెండవ అంతస్తులతో కూడిన నివాస భవనం యావత్తు ఆస్తి డాక్యుమెంట్ నెం. 6826/2018, తేది.22.11.2018 ప్రకారం శ్రీమతి పుచ్చల సంధ్యారాణి గారి పేరున కలదు. తెలిసిన ఋణభారములు: ఒరిగో ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ద్వారా తేది.16.07.2025న డిఆర్‌టి, విశాఖపట్నం నందు S.A.397/2025 దాఖలు చేయబడినది. అయితే, ఇప్పటి వరకు స్టే లేదు.	68,22,000/-	6,82,200/-	25,000/-	11-09-2026 నుండి 27-09-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

3 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి ఋణగ్రహీత(లు): శ్రీ వరదా అర్జునరావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.2-35, ధ్వజస్తంభాల వీధి, పాలంగి, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. వేరొక చిరునామా: శ్రీ వరదా అర్జునరావు, తండ్రి: శ్రీ వరదా నాగేశ్వరరావు, డి.నెం.3-40, ఫ్లాట్ నెం.201, 2వ అంతస్తు, శ్రీనిధి హైట్, ధ్వజస్తంభాల వీధి, పాలంగి, ఉండ్రాజవరం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534216. వారు (డిమాండ్ నోటీసు జారీ చేసిన తేది.25-10-2023) తేది.24-10-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.21,91,040/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల తొంభై ఒక్క వేల నలభై రూపాయలు మాత్రమే) + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి మరియు ప్రస్తుత బకాయి మొత్తము తేది.26.08.2026 నాటికి రూ.32,69,918/- (అక్షరాల ముప్పై రెండు లక్షల అరవై తొమ్మిది వేల తొమ్మిది వందల పద్దెనిమిది రూపాయలు మాత్రమే) + తేది.27.08.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతిక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో ఉన్న దిగువ వివరించిన స్థిరాస్తి “ఎక్కడ ఎలా ఉన్నది అలానే” ఏది ఎలా వుంటే అలానే” “అక్కడ ఏది ఉన్నదో అది” మరియు “ఎటువంటి ప్రత్యామ్నాయం లేకుండా” పద్ధతిపై” తేది.28-09-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు) / డైరెక్టర్స్ / తనఖాదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.
బిడ్డర్లు వేలం తేదీకి ముందే https://baanknet.com/eauction-psb/x-login లో అనుసరించే విధానం ప్రకారం, అవసరమైన KYC పత్రాలు మరియు రిజిస్ట్రేషన్ ఫీజును సమర్పించి, అదే లింక్ https://baanknet.com/eauction-psb/x-login ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలి.

బహిరంగ ఇ-వేలం తేదీ & సమయం : 28-09-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు (ప్రతీ బిడ్‌కు 10 ని॥ల అపరిమిత పొడిగింపుతో)

ఆస్తి వివరములు	రిజర్వు ధర (రూ.)	ధరావత్తు ధర (రూ.)	బిడ్ పెంపుదల (రూ.)	తనిఖీ తేది మరియు సమయం
తేది.27.05.2022న తణుకు ఎస్ఆర్ఓ., జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వద్ద రిజిస్టరు కాబడిన సేల్ డీడ్ నెం.4032/2022 ప్రకారం శ్రీ వరదా అర్జునరావు, తండ్రి : శ్రీ వరదా నాగేశ్వరరావు గారు తనఖా పెట్టిన స్థిరాస్తి: ఎ-షెడ్యూలు ఆస్తి: పశ్చిమగోదావరి జిల్లా, ఉండ్రాజవరం మండలం, పాలంగి గ్రామ పంచాయితీ ఏరియా, పాలంగి గ్రామ ఆర్.ఎస్.నెం.42/ఎ, టీసీవేయబడిన డి.నెం.3-40 లోని 330 చ॥గు॥ల మొత్తంలో 33 చ॥గు॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణం గల ఆస్తి. హద్దులు: తూర్పు: వెలిచేటి శ్రీనివాసరావు మరియు ఇతరుల ఆస్తులు - 43.03 అ॥లు, దక్షిణం: మానేపల్లి వరలక్ష్మి గారి ఆస్తి - 69.03 అ॥లు, పడమర: పంచాయితీ రోడ్డు - 42.09 అ॥లు, ఉత్తరం : జాయింట్ లేన్ - 69.03 అ॥లు., బి-షెడ్యూలు ఆస్తి: “శ్రీనిధి హైట్” అను పేరుతో నిర్మించిన అపార్ట్‌మెంట్ 2వ అంతస్తు నందు 1083 చ॥అ॥ల విస్తీర్ణంతో, కామన్ ఏరియా, కార్ & స్కూటర్ పార్కింగ్‌తో సహా గల రెండు బెడ్‌రూమ్‌ల ఫ్లాట్ నెం.201. హద్దులు: తూర్పు: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై, పడమర : లిఫ్ట్, మెట్లు, కామన్ కారిడార్, ఉత్తరం : ఓపెన్ టు స్కై	19,00,000/-	1,90,000/-	10,000/-	11-09-2026 నుండి 27-09-2026 వరకు, ఉ॥10 గం॥ల నుండి సా॥ 04. గం॥ల వరకు

ఎన్‌కంబరెన్స్ (ఋణభారములు): అధీకృత అధికారి యొక్క ఉత్తమ జ్ఞానం మరియు సమాచారం మేరకు, బ్యాంకుకు ఎటువంటి ఎన్‌కంబరెన్స్ ఉన్నట్లు నివేదించబడలేదు. బిడ్ సమర్పించడానికి ముందే, వేలానికి ఉంచిన ఆస్తుల ఎన్‌కంబరెన్స్, టైటిల్ (యాజమాన్య హక్కులు) మరియు సదరు ఆస్తిపై ప్రభావం చూపే క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిల గురించి వేలంలో పాల్గొనబోయే బిడ్డర్లు స్వంతంగా స్వతంత్ర విచారణలు చేసుకోవాలి. ఈ ఇ-వేలం ప్రకటన బ్యాంకు యొక్క ఎటువంటి నిబద్ధతను గానీ లేదా ప్రాతినిధ్యాన్ని గానీ కలిగి ఉండదు మరియు కలిగి ఉన్నట్లు పరిగణించబడదు. బ్యాంకుకు తెలిసినా లేదా తెలియకపోయినా, ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్‌కంబరెన్స్‌తో కలిపి ఈ ఆస్తులు విక్రయించబడుతున్నాయి. ఎలాంటి మూడవ పక్షం (మూడవ పార్టీ) క్లెయిమ్‌లు/ హక్కులు / బకాయిలకు అధీకృత అధికారి లేదా సెక్యూర్డ్ క్రెడిటార్‌లు ఏవిధంగానూ బాధ్యత వహించదు. TDS / GST / ఇతర పన్నులను కొనుగోలుదారుడే భరించాలి. అలాగే వర్తించే స్టాంప్ డ్యూటీలు / అదనపు స్టాంప్ డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు మొదలైనవాటిని, మరియు అన్ని రకాల చట్టబద్ధమైన / చట్టబద్ధంకాని బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్మెంట్ ఛార్జీలు, ఫీజులు మొదలైన వాటిని కూడా కొనుగోలుదారుడే భరించాల్సి ఉంటుంది.
అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇఎండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను లేదా CM/Case Lead Officer Mob.No.97045 57261 & City Case Officer Mob.No.96669 09050 వారిని సంప్రదించవచ్చును.
ఈ నోటీసును సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ - 2002లోని రూల్ 8(6) ప్రకారం ఋణగ్రహీతలు / డైరెక్టర్ / హామీదారులు / తనఖాదారులకు 15 రోజుల నోటీసుగా కూడా పరిగణించాలి.
ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.

తేది:27-08-2026, ప్రదేశం: విశాఖపట్నం — సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా